# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 23 ఏప్రిల్ 2023


## నూతన ఈద్గాలో ముస్లింల ప్రార్థనలు



వార్త IIవ పేజీలో

కలికిరిలో రంజాన్ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహిస్తున్న దృశ్యం

## క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలియిక రంజాన్

### మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి



రామాపురం, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

రంజాన్ మాసం క్రమశిక్షణ,ధాతృత్వం, ధార్మిక చింతనల కలియిక అని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి తెలిపారు. నెలరోజులు కఠోర వ్రతం పాటించిన వారి శ్రమకు పరిపూర్ణ ప్రతిఫలం లభించే రోజు అని ఆయన అన్నారు. ఉపవాసంతో ఆకలి దప్పులతో మనిషిని భాదించడం కాదు పేదవాడి ఆకలి బాధలు తెలుసుకోవడమే "ఇస్లాం" ఉద్దేశ్య మన్నారు. దుష్టచింతల్ని , దురాగతాన్ని, కుహన సంస్కారాన్ని ఎదుర్కొని సత్ప్రవర్తనను నమాజ్ నేర్పిస్తుందన్నారు. ఈ మాసం లోనే పవిత్ర ఖురాన్ గ్రంథం ఆవిష్కరించిందనీ, రోజా (ఉపవాస వ్రతం) ఆరాధనను దైవం ఈ మాసం లోనే నిర్ణయించినందున రంజాన్ పండుగకు పవిత్రత,గొప్పదనం వచ్చాయని ఆయన వివరించారు.సమన ప్రాంతం మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

## దివ్య సుగుణాల పరిమళభరిత సారమే

# ఈద్-ఉల్-ఫితర్

### రంజాన్ ప్రార్థనల్లో ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా



కడప, కార్పొరేషన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

: దైవభక్తి, శాంతి సమైక్యతకు, సోదర స్నేహ భావాలు, దానధర్మాలు వంటి దివ్య సుగుణాల పరిమళభరిత సారమే.. "ఈద్-ఉల్-ఫితర్" (రంజాన్ పర్వదినం) వేడుక ప్రత్యేకత అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా సందేశమిచ్చారు. శనివారం నగరంలోని బిల్టప్ సర్కిల్ లోని అమీనియా ఈద్గాలో పెద్దదర్గా పీఠాధిపతులు హజరత్ సయ్యద్ షా అరీఫుల్లా హుసేనీ సాహెబ్ ఆధ్వర్యంలో రంజాన్ పర్వదిన ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా గౌరవ తిధులుగా హాజరయ్యారు. రంజాన్ ప్రార్థనలు ముగిసిన అనంతరం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా మాట్లాడుతూ.. తెలిసో తెలియకో ఏడాదిపాటు చేసిన తప్పు లను సమూలంగా కడిగేసే అవకాశం పవిత్రమైన రంజాన్ మాసంలో లభిస్తుందన్నారు. ఈ సృష్టి ధన దాన్యాలు, ఇతర సౌకర్యాలు అన్నీ దైవం ఇచ్చేనవేనని.. భూమిపై మనదంటూ ఏమీ ఉండదని, కానీ మనిషి అజ్ఞానంతో అన్నీ తానే సాధించినట్లు భ్రమ పడుతున్నాడని.. వాటిలో ఏ ఒక్కటి తిరిగి తీసుకు వెళ్లలేడని తెలుసుకోవాలన్నారు. సర్వమతాల సారం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు ఆరాధన ప్రార్థనలు మనుషుల్లో ప్రేమ, సోదరభావం, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ ఉపవాసాలు, ఇఫ్తార్ల ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. కులమతాలకు అతీతంగా జిల్లాలో, అటు రాష్ట్రంలో హిందూ, ముస్లింలు, క్రైస్తవులు కలిసి ఇఫ్తార్ విందుల్లో పాల్గొనడం జరిగిందన్నారు. అల్లా ఆజ్ఞ ప్రకారం ప్రతి ఒక్కరూ తన సంపాదనలో రెండున్నర శాతం జకాత్ రూపంలో పేదలకు ఖర్చు చేయడం ఈ రంజాన్ మాసంలో చేసే పవిత్ర పుణ్య కార్యం అన్నారు. అందుకే ప్రతి మనిషి తనకు ఉన్నంతలో తోటి మనిషికి సాయం అందించే స్వభావాన్ని అలవర్చుకోవాలని ఉపముఖ్యమంత్రి ప్రజలకు సందేశానిచ్చారు. ప్రపంచమంతటా శాంతియుతంగా ఉండేలా ఆ అల్లాహ్ కృప యావత్ ప్రాణికీ అందాలని.. దేశం, రాష్ట్రం, జిల్లా సుభిక్షంగా ఉండాలని కోరారు. కాగా.. సంతోషం నిండిన వదనాలు, చిరునవ్వుల పలకరింపులు.. మనసును ఉల్లాస పరిచే అత్తరు పరిమళాలు ముస్లిం సోదరుల మధ్య పండుగ వాతావరణాన్ని మరింత రెట్టింపు చేశాయి. ఆత్మీయతను పెంచే అలింగన దృశ్యాలు సోదర, స్నేహ భావానికి ప్రతీకలుగా దర్శనమిచ్చాయి. అనంతరం పొలిట్ బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి రంజాన్ సందర్భం ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మత గురువులు (మౌల్వి) ముఫ్తి న్యామతుల్లా సాహెబ్, మైనారిటీ నాయకులు శుభాన్ బాషా, అమీర్ బాబు, స్థానిక కార్పొరేటర్లు, ఇతర మైనారిటీ, స్థానిక నాయకులు, ముస్లిం మత పెద్దలు, భక్తులు తదితరులు హాజరయ్యారు.

## మత సామరస్యానికి ప్రతీకగా రాయచోటి నిలవాలి

### ముస్లిం మైనార్టీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట

### ఈద్గాలో ప్రార్థనలు నిర్వహించిన ఎం.పి., ఎమ్మెల్యేలు





రాయచోటి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

శుభాల వసంతం రంజాన్ అని లోకసభ ప్యానెల్ స్పీకర్,ఎంపీ మిథున్ రెడ్డి, వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి లు పేర్కొన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా రాయచోటి పట్టణంలోని ఈద్గాలో శనివారం జరిగిన నమాజ్ ప్రార్థనలలో ముస్లిం సోదరులుతో కలసి మిథున్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మిథున్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి లు మాట్లాడుతూ నెల రోజుల పాటు భక్తి శ్రద్దలతో కఠోర ఉపవాస దీక్షలు ఉండి నేడు భక్తి శ్రద్దలతో , సంతోషాలు తో పండుగ జరుపుకుంటున్నారన్నారు. నమాజ్ ప్రార్థనలలో వేలాది మంది పాల్గొనడం హర్షనీయమన్నారు.ఈద్గాలో ప్రార్థనల సౌకర్యార్థం ఏర్పాట్లు చేసిన ఈద్గా కమిటీ, మున్సిపల్, ఇతర శాఖల అధికారులు, సిబ్బందికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ముస్లిం మైనారిటీల సంక్షేమానికి జగన్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అల్లా దయతో ప్రజలందరూ సుభిక్షంగా,సుఖ సంతోషాలతో జీవించాలని, రాయచోటి అన్నమయ్య జిల్లా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని, మత సామరస్యానికి ప్రతీకగా రాయచోటి నిలవాలని మిథున్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డిలు ఆకాంక్షించారు. నమాజ్ ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మిథున్ రెడ్డి ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిలు నమాజ్ ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులును ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.మత పెద్దలనుంచి మిథున్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డిలు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈద్గా లో ప్రార్థనలుకు విచ్చేసిన ఎంపి మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డిలకు ముస్లిం సోదరులు స్వాగతం పలికారు.

**ఈద్గా అభివృద్ధికి ఎం.పి. ఎమ్మెల్యేల కృషి :**

ఈద్గా అభివృద్ధిలో ఎంపిమిథున్, ఎంఎల్ఏ శ్రీకాంత్‌ల కృషి అభినందనీయమంటూ ముస్లిం మత పెద్దలు, ముస్లిం సోదరులు పేర్కొన్నారు. ఈద్గా ప్రహరీ గోడ, వజూ ఖానా నిర్మాణాలు, పూర్తిగా పెయింటింగ్స్ వేయడం ప్రశంసనీయమంటూ ప్రశంసించారు. ప్రజల ఆరోగ్య అవసరాల దృష్ట్యా పెద్ద అంబులెన్స్ వాహనాన్ని అందించాలని మతపెద్దలు, ముస్లిం సోదరులు కోరగా ఎంపి మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి లు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్, ఎంఎల్ఏ శ్రీకాంత్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఆశీర్వదించారు. బషీర్ ఖాన్,జమాల్ ఖాన్,మున్సి పల్ చైర్మన్ ఫయాజ్ బాష, వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, మున్సిపల్ కమిషనర్ గంగా ప్రసాద్, మదనపల్లె పరిశీలకులు హాబీబుల్లా ఖాన్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తబ్రేజ్ ఖాన్, కొలిమి ఛాన్ బాష, జాకీర్, ఫయాజ్ అహమ్మద్, యువజన విభాగపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మదన మోహన్ రెడ్డి,జిన్నా షరీఫ్, జిల్లా వక్ఫ్ బోర్డ్ సభ్యుడు నవరంగ్ నిస్సార్, గౌస్ ఖాన్,ఆసీఫ్ అలీఖాన్, షబ్బీర్, రౌనక్, ఎస్ పి ఎస్ రిజ్వాన్, అన్నా సలీం,రియాజ్, రియాజుర్ రెహమాన్, ఇర్ఫాన్, అజ్మతుల్లా ఖాన్, సుగవాసి శ్యామ్, జయన్న నాయక్,భాస్కర్, కో ఆప్షన్ అయ్యవారు రెడ్డి, హజరత్ ఖాదర్ వలీ,ఆసీఫ్ అలీఖాన్, మాజీ కో ఆప్షన్ జాఫర్ అలీఖాన్, మూసా, సున్నా, మాజీ కౌన్సిలర్ ఆనంద రెడ్డి, కొత్తపల్లె ఇంతియాజ్, వాల్మీకి సంఘ జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, విక్కీ దేవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు - కిక్కిరిసిన ఈద్గాలు



రాజంపేట ఈద్గాలో రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న వేలాదిమంది ముస్లిం సోదరులు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మాసం పాటు కఠిన ఉపవాసాలను ఆచరించి పవిత్ర రంజాన్ పండుగను శనివారం ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. తెల్లవారుజాము నుంచే పండుగ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉపవాసాలు ముగిసినవేళ ఉదయం 7.30 గంటలకే రాయచోటి రోడ్డులోని ఈద్గాకు వేలాదిగా ముస్లిం సోదరులు తరలివచ్చి ప్రార్థనల్లో పాల్గొన్నారు. ముస్లిం సోదరులకు జడ్పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాధ్‌రెడ్డి, వైకాపా నేత పోలా వెంకటరమణారెడ్డి, రాజంపేట టిడిపి సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజు, మాజీ ఎమ్మెల్సి బత్యాల చెంగల్‌రాయులు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్గాలో మత గురువులు రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో సందేశాన్ని వినిపించారు. సన్మార్గంలో నడవాలని సూచించారు. కఠిన ఉపవాసాలను ఆచరించి నెలరోజుల పాటు ఎంతో పద్ధతిగా రోజుకు 5 సార్లు ప్రార్థనలు చేసే సోదరులు పండుగ అనంతరం కూడా ఇదేవిధంగా అల్లాను వేడుకొంటూ సన్మార్గంలో పయనించాలని సూచించారు.

# ప్రకృతి కన్నెర్ర

### రాజంపేట, పుల్లంపేట, నందలూరు మండలాల్లో 500 ఎకరాల్లో నేలకూలిన అరటితోటలు

### నెల రోజుల్లో రెండోసారి రైతన్న వెన్నువిరిచిన ఈదురుగాలులు





చెర్లోపల్లెలో భారీగా దెబ్బతిన్న అరటితోట నష్టాన్ని పరిశీలిస్తున్న ఉద్యానవనశాఖ అధికారులు, నేల రాలిన మామిడికాయలు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ప్రకృతి కన్నెర్రజేసింది. అన్నదాత ఆరుగాలం కష్టం నేలపాలైంది. చేతికివచ్చిన పంట చేజారింది. నరికివేసినట్లుగా అరటితోటలు నేలకూలాయి. రైతుల ఆశలను సమాధి చేశాయి. నెలరోజుల వ్యవధిలో రాజంపేట, పుల్లంపేట, నందలూరు మండలాల్లో రెండోసారి పెనుగాలులు, వర్షం, అరటి రైతులను కోలుకోలేని దెబ్బతీసింది. శుక్రవారం రాత్రి ఈదురు గాలులు, వర్షంతో 3 మండలాల్లో భారీగా పంటనష్టం వాటిల్లింది. రాజంపేట మండలంలోని చెర్లోపల్లె, కొత్తపల్లె, అచ్చునపల్లె, మేడావారిపల్లె, కట్టకిందపల్లె, పెద్దకారంపల్లె, మందపల్లె, బ్రాహ్మణపల్లె, పోలి, మందరం, కూచివారిపల్లె గ్రామాల్లో సుమారు 600 ఎకరాల్లో అరటి తోటలు, బంతిపూలు, మామిడి తోటలు, వరిపంటకు నష్టం వాటిల్లింది. ఉద్యానవన పంటలకు భారీనష్టం వాటిల్లడంతో స్థానిక హార్టికల్చర్ అధికారి సురేష్ పంటనష్టం జరిగిన గ్రామాల్లో పర్యటించారు. రైతులు పంటనష్టం వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు. రైతుభరోసా కేంద్రాల్లో పంట నష్టం గురించి తెలియజేయాలని సూచించారు. అలాగే కడప జిల్లా పరిధిలో అకాల వర్షాలతో సుమారు 100 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్లు సమాచారం.

ఒంటిమిట్ట, మైదు కూరు, చింతకొమ్మదిన్నె, కాశినాయన, బ్రహ్మంగారిమఠం మండలాల్లో సాగు చేసిన అరటి, బొప్పాయ, మిరప, నిమ్మ పంటలకు పెనుగాలుల వల్ల నష్టం వాటిల్లినట్లు అధికారులు ప్రాథమిక అంచనాలు రూపొందించారు. పంటనష్టం సమా చారాన్ని కడప, అన్నమయ్య జిల్లా కలెక్టర్‌లకు స్థానిక అధికా రుల ప్రాథమిక నివేదిక మేరకు జిల్లాస్థాయి ఉద్యానవనశాఖ అధికారులు నివేదిక పంపినట్లు తెలుస్తోంది. సోమవారం నుంచి సమగ్ర పంటనష్టం సర్వే జరుగుతుందని అధికారి కవర్గాలు పేర్కొన్నాయి.

## పగడ్బందీగా టెన్త్ మూల్యాంకనం

### ఎస్ఎస్‌సి పరీక్షలు అబ్జర్వర్ వెంకటకృష్ణారెడ్డి



రాయచోటి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

పదవ తరగతి మూల్యాంకనాన్ని పూర్తిస్థాయి భద్రతా ఏర్పాట్ల మధ్య పగడ్బందీగా నిర్వహిస్తున్నట్లు 10 పరీక్షల అబ్జర్వర్ మార్తాల వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. జిల్లా కేంద్రంలోని సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన టెన్త్ స్పాట్ వాల్యుయేషన్ కేంద్రాన్ని శనివారం మధ్యాహ్నం ఆయన సందర్శించారు. మూల్యాంకన కేంద్రంలో జవాబు పత్రాలను మూల్యాంకనం చేసే తీరును పరిశీలించారు. జవాబు పత్రాల మూల్యాంకనంలో తప్పిదాలకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని డీఈవో పురుషోత్తంకు సూచించారు. పదో తరగతి పరీక్ష జవాబు పత్రాలను మూల్యాంకనం చేసేందుకు వచ్చే సిబ్బందికి వేసవి కారణంగా అసౌకర్యం కలగకుండా తీసుకున్న చర్యలను, వసతులను పర్యవేక్షించారు. ఈనెల 19 నుండి ప్రారంభమైన మూల్యాంకనం 26వ తేదీ నాటికి పూర్తయ్యేలా ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలన్నారు. స్పాట్ వాల్యుయేషన్ కేంద్రానికి ప్రతీ ఉపాధ్యాయుడు విధిగా గుర్తింపు కార్డు (ఐడీకార్డు)తో రావాలని, మాస్క్ ధరించాలని, ఎవరు కూడా సెల్‌ఫోన్లు వినియోగించరాదని ఆదేశాలు జారీ చేశారు. సమిష్టి కృషితో మూల్యాంకనాన్ని విజయవంతంగా పూర్తిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఫర్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ ప్రసాద్ బాబు, డిప్యూటీ క్యాంప్ ఆఫీసర్ క్రిష్టప్ప, పి ఆర్ టి యు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం చైర్మన్ శ్రీనివాసరాజు, జిల్లా స్కౌట్ సెక్రటరీ మడితాటి నరసింహారెడ్డి, అసిస్టెంట్ క్యాంప్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదరికం లేని సమాజ నిర్మాణమే రంజాన్ ఆశయం

### - ఫిత్రా, జకాత్‌లు పేదలకు తోడ్పడాలి

### - రంజాన్ ఈద్ ప్రార్థనల్లో మత గురువుల పిలుపు





ఈద్గావద్ద ప్రార్థనలు చేస్తున్న ఎమ్మెల్యే, ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

మదనపల్లె, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

పేదరికం లేని సమాజ నిర్మాణమే రంజాన్ పండుగ ఆశయమని స్థానిక జామియా మసీదు ఇమాంమౌలానా జలాలుద్దీన్‌సాహెబ్ పేర్కొన్నారు. మదనపల్లెలో శనివారం ఉదయం ఈద్-ఉల్-ఫితర్ పండుగను ముస్లిం సోదరులు అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకొన్నారు. ఇందులో భాగంగా స్థానిక నక్కలదిన్నెలోని ఈద్‌గా మైదానంలో ప్రత్యేక సామూహిక ప్రార్థనలు జరిపారు. ఈసందర్భంగా మౌలానా జలాలుద్దీన్ సాహెబ్ ధార్మికోపన్యాసం చేశారు. రంజాన్ మాసంలో చేపట్టే జకాత్ పిత్రా, సదాఖాలు పేదలకు తోడ్పాడాలన్నారు. రంజాన్ స్ఫూర్తిని జీవితాంతం కొనసాగించాలని తద్వారా ఆదర్శ సమాజ నిర్మాణంలో తమ తమ మతాలు ఆచారాలను పాటిస్తూనే ఎదుటివారి విశ్వాసాలను గౌరవించాలన్నారు. పండగ విశిష్టతను తెలియజేశారు. రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లిం సోదరులు ఉదయం మసీదుల వద్దకు చేరుకొన్నారు. అల్లాహుఅక్బర్, అల్లహుఅక్బర్, లాఇలాహ ఇల్లహు అల్లాహుఅక్బర్ వలిల్లాహిల్‌హామ్ అనే ప్రత్యేక తక్బీర్‌ను పఠిస్తూ ఈద్‌గా మైదానానికి వెళ్ళి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఒకరినొకరు అలింగనం చేసుకొని ఈద్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. అనంతరం ఖబ్రస్థాన్‌కు వెళ్ళి పూర్వీకుల ఆత్మశాంతి కోసం ప్రార్థనలు చేశారు.

**ఈద్ ప్రార్థనల్లో ఎమ్మెల్యే :**

నక్కలదిన్నె ఈద్గా మైదానం, బసినికొండ పంచాయితీ డ్రైవర్స్ కాలనీలోని ఈద్‌గాలలో జరిగన ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే ఎం.నవాజ్‌బాషా పాల్గొన్నారు. అందరికి ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రార్థనల్లో మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు వసీం, ఖాజా, ఇర్షాన్‌ఖాన్ ఈశ్వర్‌నాయక్, ముస్లిం సోదరులు, దీంతో పాటు డ్రైవర్స్ కాలనీ వాసులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# కంచె చేను మేస్తే !

- ముగ్గురాయి కాటా కళ్లు గప్పి ట్రక్కులు పక్కదారి మళ్లింపు
- ముగ్గురాయి కాటా ముసుగులో అక్రమ సంపాదనకు అడ్డదారులు
- ముగ్గురాయి దోపిడీకి ఇంటి దొంగలు సహకరిస్తున్నారని గుసగుసలు
- ఏపీఎండీసీ సంస్థకు కోట్ల రూపాయలు గండి..
- ఎక్కడ చూసినా ముగ్గురాయి పక్కదారి మళ్లింపుపై పలు ఆరోపణలు



ఓబులవారిపల్లె, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన మంగంపేట ఏపీఎండీసీ సంస్థ అంటే ముందుగా గుర్తించేది కోట్లాది రూపాయల ఆదాయం, ఆపైన పలు సంస్థలకు ఆదర్శం. ఆదాయానికి పెట్టిందే పేరు. అంతేకాకుండా బంగారు బాతును తలపించే వైనం. వేలాది మందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించి రాష్ట్రానికి ఆదాయ మార్గాలు చూపే బంగారు గని అని చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో ఏపీఎండీసీ మంగంపేట సంస్థలో కొందరు అక్రమ ఆదాయానికి మార్గాలు ఎంచుకుంటూ అడ్డదారులు తొక్కుతూ పై స్థాయి అధికారులతో కింది స్థాయి అధికారులు కొందరు వేబ్రిడ్జి కాటాలో పని చేసే ఉద్యోగులు లోపాయికారి ఒప్పందాలు కుదుర్చుకొని లోపలికి వెళ్లేటప్పుడు ఎంటీ లారీలు కంప్యూటర్‌లో ఖాళీ చేసి ఆ తరువాత ఏ గ్రేడ్ ఖనిజాన్ని లోడు చేసుకొని రాయల్టీ లేకుండానే కాటా వేయకుండా ఔట్ పాస్‌కు లారీలను పంపించి ఆ తరువాత ఎంట్రీ అయిన లారీ నెంబర్ సమయాన్ని తొలగించి అడ్డదారుల్లో కొందరు ఉద్యోగులు ఆదాయ మార్గాలను చూసుకుంటూ సంస్తకు కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లేలా చేస్తున్నారు. ఈ దోపిడీ ఎంతో కాలంగా సాగుతోందనే ఆరోపణలు లేకపోలేదు. ప్రతి రోజు 3 లారీలు ఇలాగే కాటాల పేరుతో వెయిట్ కాటాలకు కళ్లు కప్పి అక్రమార్గాల్లో ముగ్గురాయి తరలిపోతోందని పలువురు విమర్శిస్తున్నారు. సీసీ పుటేజీని సీసీ కెమెరాల ద్వారా లారీలు వెళ్లే సమయాన్ని తిరిగి వచ్చే సమయాన్ని పై అధికారులు గమనించి అడ్డదారుల్లో వెళ్తున్న అక్రమ ముగ్గురాయిని అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎండీ వెంకటరెడ్డిని కార్మికులు, కార్మిక నాయకులు, స్థానిక ప్రజలు కోరుతున్నారు. కాటా నమోదు చేసిన ఖాళీ బండికి రాయల్టీ వస్తుంది. బండి గేటు దగ్గరే నమోదు నంబరు కంప్యూటర్‌లో నమోదవుతుంది. తిరిగి లోపలికి వెళ్లి ఒక్కో ట్రిప్పుకు 30 టన్నుల చొప్పున టిప్పర్ తీసుకొని వెళ్లే సమయంలో కాటా వేయరు. ఎంట్రీ అయిన సమయాన్ని తిరిగి కంప్యూటర్‌లో తొలగించడం వల్ల ఆ బండికి సంబంధించిన కాటా ఎంట్రీ కాదు. ఇలా ఏపీఎండీసీ సంస్థకు కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లేలా అక్కడ పనిచేసే ఇంటి దొంగలే కంచె చేను మేసే చందంలా మారి అక్రమ ఆదాయ మార్గాన్ని ఎంచుకుంటున్నారనే ఆరోపణలు మెండుగా ఉన్నాయి. గతంలో కూడా ఇక్కడ పనిచేసే ఉద్యోగులు ఎండీ శాలినీ మిశ్రా 2014, 2015 సంవత్సరంలో ఇలాగే ముగ్గురాయి అక్రమ పక్కదారి మళ్లింపుపై నిఘా ఏర్పాటు చేసి అవకతవకలకు పాల్పడిన 17 మందిని విధుల నుంచి తొలగించిన విషయం విధితమే. అయినప్పటికీ తిరిగి అలాంటి అక్రమ సంపాదనకు తిరిగి కొంత మంది గతంలో చేసిన తప్పునే మళ్లీ చేస్తున్నారనే సమాచారం విశ్వసనీయంగా తెలుస్తోంది. ఈ విషయం ఎండీ దృష్టికి తీసుకెళ్లాలని పలు కార్మిక సంఘాలు ముక్త కంఠంతో ప్రశ్నిస్తున్నాయి.అడ్డగోలుగా ఆదాయ మార్గాలు ఎంచుకొని సంస్థకు తీరని నష్టం చేస్తున్నారని మంగంపేటలో ఎక్కడ చూసినా ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఈ అడ్డగోలు అక్రమ ముగ్గురాయి అక్రమ తరలింపుపై ఇంటి దొంగలు ఉన్నారనే చెప్పడంలో ఆశ్చర్యం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఏపీఎండీసీ అధికారులు లోతైన విచారణ చేసి సీసీ పుటేజీ కెమెరాలను పర్యవేక్షించి తనదైన శైలిలో విజిలెన్స్ అధికారుల ద్వారా విచారణ జరిపితే ఇంటి దొంగలు దొరికే అవకాశాలుంటాయని ఇకపై సంస్థలో ఇలాంటి అడ్డగోలు అవకతవకలు అక్రమ ఆదాయానికి మార్గాలు చూపే ఉద్యోగులపై కొరఢా ఝుళిపించకపోతే రాబోయే రోజుల్లో ఏపీఎండీసీ సంస్తకు కోట్లాది రూపాయలు నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పలువురు విశ్లేషకులు, కార్మిక నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మత సామరస్యానికి ప్రతీక రంజాన్..!

### మాజీ ఎమ్మెల్యే ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి



లక్కిరెడ్డిపల్లె, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

ముస్లింల పవిత్ర పండగ రంజాన్‌ను మండలంలోని లక్కిరెడ్డిపల్లె, దిన్నెపాడు మరియు పలు గ్రామాల్లో మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల ఉపవాస దీక్షల అనంతరం శనివారం రంజాన్‌ను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. రంజాన్ సందర్భంగా రెడ్డివారిపల్లె మార్గ మధ్యలోని ఆర్ఆర్ ఘాట్ వద్ద ఉన్న ఈద్గా మైదానంలో రాయచోటి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బాధ్యుడు ఆర్.రమేష్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. మరియు సామూహిక ప్రార్థనలకు వేలాది మంది ముస్లింలు తరలివచ్చారు. చిన్నా, పెద్దా అన్న తారతమ్యం లేకుండా కుటుంబ సభ్యులంతా కొత్త బట్టలు ధరించి భక్తి భావంతో ప్రార్థనలకు వచ్చారు. ప్రభుత్వ ఖాజీ ముక్తార్ ఖురాన్ సూక్తులను వినిపించి ప్రార్థనలు చేయించారు. ముస్లింల జీవితంలో రంజాన్‌కు ఎంతో ప్రాధాన్యత కలదని, ముస్లింల పవిత్ర గ్రంథమైన ఖురాన్ రంజాన్ మాసంలో ఆవిర్భవించిందన్నారు. రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు పాటించాలన్నారు. ప్రార్థనలు అనంతరం వారు శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ ప్రార్థనల సందర్భంగా ఈద్గా మైదానం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు. ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ముస్లింలు ఒకరినొకరు పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో రంజాన్ ప్రార్థనలు



నందలూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

నందలూరు మండలం నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతి పరిధిలోని జామియా మసీదు ఈద్గా నందు పవిత్ర రంజాన్‌మాసంలో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న ముస్లిం సోదరులు ఇస్లాం ధర్మంలో రంజాన్‌మాసం యొక్క ఔన్నత్యాన్ని, స్వాతంత్ర్య పోరాటంలో హిందూ ముస్లిం బాయి బాయిలాగా కలిసి ఎలా పోరాడి స్వాతంత్ర్యాన్ని సంపాదించుకొన్నారు, అదేవిధంగా ఇప్పుడు కూడా హిందువులు, ముస్లింలు కలిసిమెలిసి ముందుకు వెళ్లి దేశాభివృద్ధిలో పాలు పంచుకునే సమయం ఆసన్నమైందని, ఏ మతం హింసలకు ప్రోత్సహించదని రంజాన్ ప్రత్యేక ప్రార్థనలో బోధన చేశారు. నాగిరెడ్డిపల్లె జామా మసీదు రంజాన్ పండుగ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నవారు అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్ నందలూరు మండల కోఆప్షన్ సభ్యులు కలీమ్ లీంఖాన్, హ్యూమన్‌రైట్స్ జిల్లా ఛైర్మన్ సయ్యద్ జుల్ఫీకర్, సీనియర్ న్యాయవాది షేక్ ముతవల్లిషాకీర్, నిర్వాహకులు షకీల్, బషీర్, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్వేలిలో ఘనంగా

# ఈద్ ఉల్ ఫిత్ర్ సంబరాలు



రంజాన్ ప్రార్థనలో ముస్లిం సోదరులు

చిట్వేలి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని చిట్వేలిలోని ముస్లిం సోదరులందరూ ఈద్గా మైదానంలో శనివారం రంజాన్ సంబరాలను ఘనంగా నిర్వహించారు. మసీదు కమిటి బాధితులు గాడి ఇంతియాజ్‌అహ్మద్, గాడి అల్లాబకష్, షేక్ షబ్బీర్‌బాషా, షేక్ మౌలానా, నాసర్‌బాషా, పఠాన్‌రియాజ్‌ఖాన్ తదితరులు ఈద్గా ప్రార్థన మైదానం వద్ద ఏర్పాట్లను ఘనంగా చేశారు. ఉదయం 8 గంటల నుంచి ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పేద, ధనిక, చిన్నా పెద్ద తారతమ్యాలు లేకుండా ఒకరినొకరు ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు. పక్కనే ఉన్న స్మశానవాటికకు వెళ్లి చనిపోయిన పెద్దల గురించి దువా చేశారు. హిందూ ముస్లిం తేడాలేకుండా రంజాన్ వేడుకలను జరుపుకోవడం మండలంలో పరిపాటి. పలు ప్రతినిధులు, నాయకులు, పోలీసుసిబ్బంది ధీర్ఘ మైదానం చేరుకొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మతగురువు మౌలానా జోహార్ అలీ, కాశ్మీరంజన్ పండుగ విశిష్టత గురించి వివరించారు. రంజాన్‌మాసం ముస్లింలకు చాలా పవిత్రమైందని, పవిత్రత దైవగ్రంధం ఖురాన్ అవతరించిన మాసమని, నెలపొడవున ఉపవాస దీక్షలు విరమించి మరుసటి దినాన్ని ఈద్ ఉల్ ఫితర్ పండుగగా నిర్ణయిస్తారని అన్నారు. అల్లా రక్షణ, కరుణ అందరూ పొందాలన్న ఆశయంతో ఈద్గాలో బారులుతీరి పండుగ నమాజ్ చేస్తారు. కొత్త వస్త్రాలు, పరిమళ ద్రవ్యాలతో వాతావరణమంతా ఆహ్లాదకరమవుతుంది. ధనిక, పేద తారతమ్యం లేకుండా సహృదయాలతో సద్భావనలతో ఆలింగనం చేసుకొంటారు. ద్వేషాలన్ని సమసి ప్రేమపూరితభావం ఇనుమడిస్తుంది. ప్రత్యేకంగా షేమియాతో చేసిన ఖీర్ తినిపించుకొని ముస్లింలేకాక ముస్లిమేతర సోదరులు కూడా కలిసి శుభాకాంక్షలు తెలియజేసుకుంటారు. మానవుల మధ్య నెలకొన్న వర్గ వైశమ్యాలు తొలగించి అందరిలో అత్యాధునిక చింతన కలిగించి జీవితాన్ని ఆనందంతో పుణ్యకార్యాల వైపు దృష్టి మరల్చేలా రంజాన్ మాసం చైతన్యం కలిగించి ముందుకు సాగే రంజాన్‌పండుగ ప్రార్థనలో సీనియర్ సిటిజన్ అయిన షేక్ మొహిద్దీన్, గాడి బషీరుద్దీన్, షేక్ కబీర్‌బాషా, కమాల్‌బాషా, సింగనమల షేక్ అల్లాబకస్, ఎస్ఎస్ కరిముల్లా, మహ్మద్‌షఫీ, సాదక్‌వల్లి, గులాంబాషా, బషీర్‌ఖాన్, యువత చాలా ఉత్సాహంగా ప్రార్థనల్లో పాల్గొని ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రంజాన్ వేడుకల్లో జగన్‌రాజు

రాజంపేట అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త



పవిత్ర రంజాన్‌మాస వేడుకల్లో తెలుగుదేశంపార్టీ రాజంపేట నియోజకవర్గ సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు పాల్గొన్నారు. గత 3 రోజులుగా రంజాన్‌తోఫాను ముస్లిం సోదరులకు పంపిణీ చేసిన జగన్‌రాజు శనివారం రంజాన్ పండుగ సందర్భంగా జానీబాషాపురం మసీదులో ప్రార్థనల్లో పాల్గొన్నారు. నమాజ్ అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. మసీదు మతగురువు ఆజాంతో పాటు మసీదు పెద్ద జానీ, చిన్నారులకు తదితరులకు ఈద్‌ముబారక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్‌మాసంలో ముస్లిం సోదరులు కఠిన ఉపవాసాలు ఉన్న అనంతరం పండుగను సంతోషంతో జరుపుకుంటారని ఆధ్యాత్మికచింతనకు సత్‌ప్రవర్తనకు ఈద్-ఉల్ పితర్ ప్రతీక అని అన్నారు.

**చంద్రబాబుపై రాళ్లదాడి పిరికిపంద చర్య**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై ప్రకాశం జిల్లాలో వైకాపా రాళ్లదాడి చేయడం పిరికిపందచర్య అని జగన్‌రాజు పేర్కొన్నారు. ప్రకాశం జిల్లా సంఘటన ముఖ్యమంత్రి జగన్ నిరంకుశత్వానికి, అహాన్ని స్పష్టం చేస్తుందన్నారు. సిఎం ఆదేశాల మేరకే చంద్రబాబుపై దాడి జరిగిందని ఆరోపించారు. ఎన్ఎస్‌జి భద్రత ఉన్న ఒక మాజీ ముఖ్యమంత్రిపై రాళ్లదాడి చేస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తుందని ధ్వజమెత్తారు. బాబాయ్ హత్య కేసు నుండి దృష్టి మళ్లించేందుకే జగన్‌సర్కార్ ఇలాంటి చిల్లర చేష్టలకు పాల్పడుతుందని విమర్శించారు. ఈ సంఘటన ప్రభుత్వం సిగ్గుతో తలవంచుకోవాల్సిన విషయం అన్నారు. ఇకనైనా ఇలాంటి జిమ్మిక్కులను జగన్‌సర్కార్ మానుకోవాలని హితవు పలికారు.

## మస్జిదే బుఖారియాలో ఘనంగా

## ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు

కడప వైద్యవిభాగం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



కడప నగరంలోని రవీంద్రనగర్‌లో ఉన్న మస్జిదే బుఖారియాలో ఉదయం 7 గంటలకు ఘనంగా ఈద్-ఉల్-ఫితర్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఖాజీ, ఇమాం ఓ ఖతీబ్ సయ్యద్ సిరాజుద్దీన్ బుఖారి పండగ విశిష్టతను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## ఘనంగా భాష్యం స్కూల్ వార్షికోత్సవ వేడుకలు



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణం నందు భాష్యం ఇంగ్లీష్ మీడియం స్కూల్ వార్షికోత్సవము కరస్పాండెంట్ కుంచాల వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాజీపేట ఎమ్మార్వో రమణారెడ్డి, అపుస్మా జిల్లా ప్రెసిడెంట్ గంగయ్య, అపుస్మా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ పివి రమణారెడ్డి, డిస్ట్రిక్ సెక్రటరీ సుబ్బయ్య బద్వేల్ అపుస్మా ప్రెసిడెంట్ నాగిరెడ్డి శంకర్ రెడ్డి పాల్గొని విద్యార్థుల యొక్క ప్రగతికి ముఖ్య సూచనలు ఇచ్చారు. అలాగే చదువుల పట్ల పిల్లలకు అంకితభావం పెంపొందించే విధంగా తల్లిదండ్రులు పిల్లల పట్ల ఏ విధంగా శ్రద్ధ వహించి చదువులో ముందుకు తీసుకెళ్లాలో వివరించడం జరిగినది అనంతరం విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగినది వచ్చిన అతిథులను ఘనంగా సత్కరించడం జరిగినది. అనంతరం విందు ఏర్పాటు చేయడం జరిగినది అనంతరం విద్యార్థినీ విద్యార్థులు కల్చరల్ ప్రోగ్రామ్స్ నిర్వహించి అందర్నీ ఆకట్టు కొనడం జరిగినది ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కుంచాల వెంకట సుబ్బారెడ్డి మరియు అకాడమిక్ డైరెక్టర్ కుంచాల సౌమ్య, హెడ్మాస్టర్ ఆషి క్ బాషా, అధ్యాపకులు బీరం సుబ్బారెడ్డి, జయ సుబ్బారెడ్డి, రంగయ్య, మల్లికా ర్జున, రంగనాయకులు, నారాయణ, ప్రసన్నకుమార్, శ్రీనివాసరావు, రమేష్, లక్ష్మీదేవి, గౌరీ, కస్తూరి, భవాని, వెంకటసుబ్బమ్మ, రాణి, చంద్రకళ, నారాయణ మ్మ, ప్రసన్న, ఫాతిమా, మాధవి, పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఈద్గాలో ప్రత్యేక ప్రార్థనలు



రాయచోటి, ఏప్రిల్ 22ప్రభాతవార్త:

రంజాన్ సందర్భంగా శని వారం ఈద్గాలో ముస్లిం సోదరు లతో కలిసి మాజీ ఎమ్మెల్యే, రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ ఆర్. రమేష్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల రోజులు పాటు ఉపవాస దీక్షలు చేపట్టి పవిత్ర రంజాన్ పండుగ జరుపుకుంటున్న ప్రతి ఒక్కరిని ఆ అల్లా చల్లనిచూపుతో చూడాలని, అందరూ సుఖ సంతోషాలతో జీవిం చాలని ఆకాంక్షించారు.

## ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలి



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

నేచర్ కన్జర్వేషన్ సర్వీస్ సొసైటీ ప్రెసిడెంట్ నుసిమి గౌస్ పీర్ ఆధ్వ ర్యంలో ధరిత్రి దినోత్సవం సందర్భం గా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో మార్కెట్ యార్డ్ బీసీ బాలుర వసతి గృహంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్పెషల్ ఇండోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.మురళీమోహన్, స్టేషన్ సిబ్బం ది వార్డెన్ ఎన్ ప్రసాద్ హాజరయ్యారు స్పెషల్ ఎండోమెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పె క్టర్ మురళి మోహన్ మాట్లాడుతూ సమస్త జీవకోటి భారాన్ని మోసేది భూమి అలా గే నీటిని వృధా చేయడం, దుర్వినియోగం చేయడం వల్ల నీటి కొరత ఏర్పడి ఎంతోమంది ప్రజలకు నీరు దొరక్కుండా అయిపోతుంది వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకారం సుమారు 200 వందల కోట్ల మంది ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు లేదు అటువంటి పరిస్థితి అందరికి రాకుండా ఉండాలంటే నీటి విషయంలో మన చేసుకుంటే చిన్న చిన్న జాగ్రత్తలు వల్ల ఓ పెద్ద మార్పులు తీసుకు రావచ్చు అలాగే రీసైకిల్ చేయండి పేపర్లో ప్లాస్టిక్ బాటిల్స్ ను నిర్మూలించి ప్రకృతిని కాపాడండి పట్టణాలు నగరాల నుంచి వెలువడుతున్న పర్యావరణ కాలుష్యం పెరిగిపోతుంది వ్యవసాయ రసాయణాలను విచ్చలవిడిగా వాడుతూ పది కాలాలపాటు పదిలంగా చూసుకోవాల్సిన భూమిని నిస్సారంగా మార్చుతున్నాం సేవ్ ట్రీస్ సేవ్ వాటర్ సేవ్ ఎర్త్ అని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నేచర్ కన్జర్వేషన్ సర్వీస్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



అదృశ్యమైన గురిజాల వెంకట్రాముడు

చిన్నమండెం, ఏప్రిల్ 22ప్రభాతవార్త:

గురిజాల వెంకట్రాముడు (36) ఈనెల 20వ తేదీ నుంచి కనిపించడం లేదని వెంకట్రాముడు తండ్రి నారాయణనాయుడు శనివారం చిన్నమండెం పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేశారు. తన కొడుకు 10 సంవత్సరాల నుంచి దిగువగొట్టివీడు కరెంట్ సబ్ స్టేషన్‌లో ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడని తెలిపారు. గురిజాల వెంకట్రాముడు 9000798023, 9701867806, 9440444471 ఫోన్ నెంబర్లను వాడేవాడనా న్నరు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## బ్లెస్సింగ్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

బద్వేల్ పట్టణంలోని బ్లెస్సింగ్ చర్చిలో శనివారం ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు, బ్లెస్సింగ్ చర్చి నందు జరిగిన క్రీస్తు రెండవ రాకడ సువార్తను ప్రకటించిన రెవ.డాక్టర్ ఐజయ్యను రెవ.వీరదాసరి.భాస్కర్ ఆహ్వానం పలికారు అనంతరం అసోసియేషన్ పాస్టర్ మాట్లాడుతూ దైవ సేవకుడు వాక్య సందేశం అందిస్తూ అందరు క్రీస్తు రెండవ రాకడలో భూమి మీదికి రాబోతున్నారని కనక ప్రజలందరూ మారుమనస్సు పొంది రక్షణ పొంది మంచి మార్గంలో శాంతి మార్గంలో లోకములో జీవించాలని దేవుని నమ్ముకొని పాపము నుండి విడిపించబడాలని వారు బోధించారు. ఈ కార్యక్రమంలో వీరదాసరి భాస్కర్, వీరదాసరి క్రిష్టఫర్ మరియు సంఘస్తులు అనేకులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారి పక్కనే భారీగా ఇసుక నిల్వలు



సిద్దవటం, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:

అట్లూరు ప్రధాన రహదారిలోని కమ్మపాలెం సమీపంలో డంపింగ్ యార్డు ప్రాంతంలో భారీగా ఇసుక నిల్వలు చేయడంపై సర్వత్రా అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. ఇసుక నిల్వలు చేసేందుకు అనుమతులు ఎవరు ఇచ్చారు, ఇసుక నిల్వలు ఏ అవసర నిమిత్తం చేశారు, ప్రభుత్వ అవసరాలకా, లేక ప్రైవేటు అవసరాలకా అనేది సంబంధిత అధికారులకే ఎరుక. అసలు అనుమతులున్నాయా అనేది సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. ప్రధాన రహదారి ఆనుకొని ఇసుక నిల్వలు చేయడంపై అటుగా వెళ్తున్న ప్రజలు, ప్రయాణికులు పెన్నా నదిలో అనుమతులు లేకుండా ఏ విధంగా ఇసుకను తరలిస్తున్నారు. ఇది ఎలా సాధ్యమని పెదవి విరుస్తున్నారు. ఎక్కడైనా అనుమతులు లేకుండా ఇసుక నిల్వలు చేస్తే ప్రభుత్వం చట్ట ప్రకారం స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేసే అధికారులు కొందరు అధికారుల దృష్టికి తీసుకొని పోయినా ప్రేక్షక పాత్ర వహించడంపై పలువురు గుసగుసలాడుతున్నారు. పెన్నానది ఇసుక తరలింపుపై గనులశాఖాధికారులు అనుమతులు లేవని చెబుతున్నా ఇసుక అక్రమంగా తరలించడమే కాకుండా ఇసుక నిల్వలు చేయడంపై రాజకీయ అండా లేక అధికారుల అండా తెలియకున్నదని పలువురు బహిరంగంగానే తెలుపుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై సిద్దవరం తహసీల్దారు శంకర్‌రావును వివరణ కోరగా తమ దృష్టికి రాలేదని విచారణ చేసి చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

## రహ్మాతుల్లా అలై దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు

చిన్నమండెం, ఏప్రిల్ 22ప్రభాతవార్త:



రహ్మాతుల్లా అలై దర్గాలో మండల తెలుగు యువత అధ్యక్షుడు తాహీద్ ఖాన్ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో టిడిపి అధినేద నారా చంద్రబాబునాయుడు రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. రాష్ట్రానికి చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ఎంతో అవసరం ఉందని వారు తెలిపారు. యువ నాయకుడు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగలం పాదయాత్ర విజయవంతం కావాలని వారు ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షుడు తోహిద్ ఖాన్, ఉపాధ్యక్షుడు సాధిక్, వాజీద్ ఖాన్, జవాద్ ఖాన్, ఫయాజ్, గౌస్‌ఖాన్, బర్కట్, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రంజాన్ పండుగ

చిన్నమండెం, ఏప్రిల్ 22ప్రభాతవార్త:



మండలంలోని అన్ని గ్రామాలలో శనివారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను అత్యంత ఘనంగా జరుపుకున్నారు. 30 రోజుల పాటు ఉపవాసాలుండి నెలవంక కనిపించిన మరుసటిరోజు ముస్లిం సోదరులు పండుగను ఈద్గా వద్ద భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేసి ఒకరికొకరు అలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలుపుకొని ఘనంగా జరుపుకున్నారు. నెలరోజుల పాటు ఉపవాసాలు, దీక్షలు చేపట్టిన పవిత్రమైన రంజాన్ పండుగను ముస్లిం సోదరులు జరుపుకున్నారు. ప్రతి ఇంటా కొత్త బట్టలు ధరించి బంధువులతో కలిసి సుఖసంతోషాలతో వారు రంజాన్ పండుగ జరుపుకున్నారు. ప్రతి ఇంటిలో మాంసాహారం, తీపి వంటలు చేసుకొని బంధుమిత్రులతో విందు భోజనాలు చేసుకొని ఆనందంగా పండుగను నిర్వహించారు. పేదలకు దానధర్మాలు చేశారు.

## ఘనంగా రంజాన్ పండుగ

పుల్లంపేట, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

పుల్లంపేట మండలంలో రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా శనివారం నిర్వహించుకొన్నారు. నెలరోజులు ఉపవాసం తర్వాత శుక్రవారం నెలవంక కనిపించడంతో మరుసటిరోజున ఈ పండుగను చేసుకోవడం ఆనవాయితి. ఆ తరహాలో శుక్రవారం నెలవంక కనిపించడంతో శనివారం రంజాన్ పండుగను ఘనంగా నిర్వహించుకోవడం జరిగిందని పలువురు ముస్లింలు సోదరులు పేర్కొన్నారు. సంప్రదాయ పద్ధతుల్లో ఉదయం నుంచి పెద్దలకు పూజలు నిర్వహించుకోవడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ సంతోషాన్ని, ఆనందంగా వ్యక్తం చేస్తూ ఈ పండుగను జరుపుకోవడం జరిగింది.

## దేవర ఎద్దు దేవతా స్వరూపం

గాలివీడు, ఏప్రిల్ 22ప్రభాతవార్త:



ఎగువగొట్టి వీడులో దేవర ఎద్దుకు పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

భూమాత ప్రతిరూపమైన దేవరెద్దు దేవతా స్వరూపమని మాజీ ఎమ్మెల్యే రాయచోటి టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ రమేష్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం ఎగువగొట్టివీడు గ్రామంలో తమటం ఇలుకాపులు దేవరెద్దును మేలుకొలుపు (దేవరెద్దును పట్టుట) కార్యక్రమంలో పాల్గొని దేవరెద్దుకు పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేల్పులు జాతరలు, దేవరలు చేయడంతో ప్రజల్లో సమైక్యత సుంఘీభావంతో పాటు భక్తిభావం పెంపొందుతుందన్నారు. దేవరెద్దు పుట్టింటి వారు నీలాగోపాల్ కుటుంబ సభ్యులు తమటం ఇలు కాపులు గుండాల్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు దేవరెద్దు మహిమలుగురించి రమేష్‌కుమార్‌రెడ్డికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాజంపేట పార్లమెంట్ రవీంద్రబాబు, సర్పంచ్ పార్థసారధి రెడ్డి, మాజీ సర్పంచ్‌లు ప్రభాకర్‌నాయుడు, చిన్నపరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సత్యారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం గోరాన్ చెరువు బండివాండ్ల పల్లెలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బండి అనిల్‌కుమార్‌రెడ్డిని పరామర్శించారు.

## భూ రైతులకు నష్టపరిహారం పారదర్శకంగానే అందిస్తాం..

ఓబులవారిపల్లె, ఏప్రిల్ 22, ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలం మంగంపేట ఏపీఎండీసీ గనులు విస్తరణ కోసం మరియు వేస్ట్ మట్టి డంపింగ్ చేసేందుకు భూ విస్తరణలో భాగంగా రైతులకు భూ నష్టపరిహారం పారదర్శకంగా అందించడంతో పాటు భూమిలో ఉన్న చెట్లకు వ్యవసాయ బోర్లకు, పైప్‌లైన్లకు అధికారుల అంచనాల మేరకు రెవెన్యూ అధికారుల రికార్డుల మేరకు అధికారుల ఉత్తర్వుల మేరకు అర్హులైన వారికి నష్టపరిహారం అందిస్తామని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీఎండీసీ సీపీవో వెంకటరమణ అన్నారు. ఏవైనా చిన్న తప్పిదాలు జరిగి ఉండవచ్చునని ఇకపై అన్ని విధాలా రెవెన్యూ అధికారులు, ఏపీఎండీసీ అధికారులు ముందస్తు చర్యలతో భూముల్లో డంపింగ్ చేయిస్తామన్నారు. ఏ ఒక్కరికి భూ పరిహారంలో అన్యాయం చేయాలనే ఉద్దేశం లేదన్నారు. ఎవరికైనా చెట్ల పరిహారం, బోర్లకు ఇవ్వకుంటే వారు రెవెన్యూ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు.

## బద్వేలువాసి చింతంరెడ్డి లక్ష్మిదేవికి డాక్టరేట్, గోల్డ్‌మెడల్ ప్రధానం

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :



పట్టణంలోని ఎన్జీవో కాలనీలో నివాసం ఉంటున్న చింతంరెడ్డి భాస్కర్ రెడ్డి కుమార్తె లక్ష్మీదేవికి యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్, ధార్వాడ్ వారు డాక్టరేట్ మరియు గోల్డ్ మెడల్ ప్రధానం చేస్తూ యూనివర్సిటీ నోటిఫికేషన్ ద్వారా అనౌన్స్ చేశారు. ఈమె డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్టెన్షన్‌లో ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఆఫ్ ది ఇన్స్టిట్యూషన్ డాక్టర్ నాగరత్న బిరాదర్ వారి పరిరక్షణలో "అనాలసిస్ ఆఫ్ ఫీడ్ అండ్ ఫాడర్ స్టేటస్ అండ్ ఫీడ్ బ్యాలెన్స్ షీట్ (ప్రోటీన్ అండ్ న్యూట్రియంట్స్) ఇన్ ఇండియా" అనే అంశం పైన పరిశోధన చేసి సిద్ధాంత గ్రంథాన్ని యూనివర్సిటీ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్, ధార్వాడ్ వారికి సమర్పించగా సదరు యూనివర్సిటీ రిజిస్ట్రార్ తనకు డాక్టరేట్ మరియు గోల్డ్ మెడల్ డిక్లేర్ చేస్తూ 21/04/2023 న తమ నోటిఫికేషన్ ద్వారా తెలియజేశారు. మే నెల చివరి వారంలో జరిగే 36వ కాన్వొకేషన్ ద్వారా లక్ష్మీదేవి డాక్టరేట్ పట్టాతో పాటు గోల్డ్ మెడల్ అందుకోనున్నట్లు లక్ష్మీదేవి బాబాయ్ చింతంరెడ్డి రామచంద్రారెడ్డి తెలియజేశారు. లక్ష్మీదేవి మాట్లాడుతూ ఈ థీసిస్ వల్ల పశువులకు దాన, గడ్డి వనరులను ప్రాంతాలవారీగా విశ్లేషణ చేసి దేశ వ్యాప్తంగా సమతౌల్యం సాధించడానికి ఉపయోగపడుతుందని, ప్రోటీన్ అండ్ న్యూట్రియంట్స్ సమంగా అందివ్వడానికి దోహదపడుతుందని తెలియజేశారు. యువ శాస్త్రవేత్త లక్ష్మీదేవిని అభినందిస్తూ జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి, రెడ్డి సేవా సమితి అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి, పశు వైద్యాధికారులు నాగేండ్ల నరసింహారెడ్డి, రామిరెడ్డి కృష్ణవేణి తల్లిదండ్రులు భాస్కర్ రెడ్డి, సరస్వతి తదితరులు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. మరెన్నో అవార్డులు రివార్డులు అందుకొని సమాజ సేవకు అంకితం అవ్వాలని వారు కోరారు.

## జాబ్ క్యాలెండర్ విడుదల చేయని రాష్ట్ర ప్రభుత్వం

**డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని**



బద్వేలు అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై దాదాపు నాలుగు సంవత్సరాలు అవుతున్న ఇంత వరకు మెగా డీఎస్సీ విడుదల చేయలేదని అలాగే జాబ్ క్యాలెండర్ ఊ సేలేని ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సిఐటియు జిల్లా కార్యదర్శి కే శ్రీనివాసులు, భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఉదయం బద్వేల్ పట్టణంలో స్థానిక సుందరయ్య భవనం నందు డివైఎఫ్ఐ మహిళా కన్వీనింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది సమావేశానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా కార్యదర్శి కే. శ్రీనివాసులు, డివైఎఫ్ఐ కడప జిల్లా అధ్యక్షులు ముడియం చిన్నిలు హాజరై సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకుండా ఈ ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేస్తున్నదని వారు అన్నారు టీచర్ పోస్టులు భర్తీ గత ఐదు సంవత్సరాలుగా జరగలేదన్నారు. కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు అయితే దాదాపు లక్ష మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని రాయలసీమలో ఉన్నటువంటి నిరుద్యోగ యువతీ యువకులు డిగ్రీలు పీజీలు చేతబట్టి ఇతర దేశాలకు ఇతర రాష్ట్రాలకు వలసలు వెళ్లే పరిస్థితి ఉందన్నారు నిరుద్యోగ యువతీ యువకులకు మాయ మాటలు చెప్పి మోసం చేస్తుందన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతీ యువకులకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని పరిశ్రమలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు జీవి రమణారెడ్డి, పాల్గొన్నారు.

**నూతన డివైఎఫ్ఐ మహిళా కన్వీనర్ కమిటి ఎన్నిక**

డివైఎఫ్ఐ బద్వేల్ పట్టణ మహిళా కన్వీనర్‌గా సి. గురుదేవి, కో కన్వీనర్లుగా టీ. నాగేశ్వరి, సాయి లక్ష్మి, సభ్యులుగా సి.నాగలక్ష్మి, ఎన్.గోవిందమ్మ, ఎన్ పార్వతి, శిరీష తదితరులు కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

# చంద్రబాబుపై రాళ్ల దాడి

## వైసిపి పిరికి పంథ చర్య

**టిడిపి నేత డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్**

బద్వేలు అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :



ఉమ్మడి ప్రకాశం జిల్లా,మార్కాపురం నియోజకవర్గంలోని ఎర్రగొండపాలెంలో జరిగిన మన రాష్ట్రానికి ఇదేమి కర్మ కార్యక్రమంలో పర్యటిస్తున్న క్రమంలో ఒక్కసారిగా చంద్రబాబు కాన్వాయ్ పై సాక్షాత్తు రాష్ట్ర మంత్రి సమక్షంలోనే రాళ్ల దాడి చేయడం పిరికిపంద చర్య అని బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నేత డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ అన్నారు. శనివారం అయన మీడియాతో మాట్లాడుతూ పోలీసుల వైఫల్యంతో చంద్రబాబు భద్రత విషయంలో ఆందోళన పరిస్థితిలో నెలకొన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం చేతగాక, ప్రతిపక్ష నాయకులపై దాడులకు ఎగబడడం సిగ్గుచేటన్నారు. జగన్ రెడ్డి కనుసన్నల్లోనే చంద్రబాబు కాన్వాయ్ పై దాడి జరిగిందని, దీనికి నైతిక బాధ్యత వహిస్తూ తక్షణమే హోంమంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బాబాయి హత్య కేసు నుండి ప్రజల దృష్టి మరల్చడానికే ఇటువంటి చిల్లర వేషాలు వేస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అంతేకాక గతంలో జరిగిన పరిణామాలు దృష్ట్యా చంద్రబాబు భద్రతపై పదేపదే ఎన్.యస్.జి హెచ్చరించినప్పటికి పోలీసులలో ఎలాంటి మార్పు కనిపించలేదన్నారు. దాడి ఘటనలో పోలీస్ వైఫల్యం తేటతెల్లమైందన్నారు. కేంద్ర బలగాలైన ఎన్.యస్.జి భద్రతాధికారులే చంద్రబాబు భద్రత విషయంలో ఆందోళన చెందు తున్నారంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు ఎలా ఉన్నాయో ప్రజలే ఆలోచించు కోవాలన్నారు. చంద్రబాబు భద్రతాధికారి ఎన్.యస్.జి కమాండ్ అధికారి సంతోష్ కు గాయాలు కావడం బాధాకరమని ఆయన విచారం వ్యక్తం చేశారు.ఇకనైనా వైసిపి ప్రభుత్వ పెద్దలు ఇలాంటి చర్యలు మానుకోకపోతే, భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆయన హెచ్చరించారు.

## వేసవి కాలం వేడికి మజ్జిగ పంపిణీ

**ఆయకట్టు ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి**





బద్వేలు అర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త :

బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మైదుకూరు రోడ్డులోని అన్నా క్యాంటీన్ వద్ద శనివారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మంచినీటి చలివేంద్రం వద్ద బద్వేల్ మండల పరిధిలోని కొంగలవీడు గ్రామానికి చెందిన శ్రీ సుధా కన్స్ట్రక్షన్స్ ప్రో.. ఏ,వి రమణారెడ్డి సతీమణి చంద్రకళావతి మాజీ సర్పంచ్ కుటుంబ సభ్యుల సహకారంతో ఎండాకాల వేడిని దృష్టిలో పెట్టుకొని సుమారు 500 మందికి మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని ఏవి రమణారెడ్డి తమ్ముడు ఆయకట్టు ప్రెసిడెంట్ అన్నపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్ దరిసి సుమన్ ముచ్చర్ల అనిల్ కృష్ణ ముచ్చర్ల ప్రవీణ్ పెసల సుధాకర్ ఉరిమి నాగేంద్ర తులసి వెంకటసుబ్బయ్య, నేలపాటి బాబు, అనుమల శెట్టి సిద్దయ్యతో పాటు పలువురు పాల్గొన్నారు.